## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా సాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 59 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 4 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00




## అందరం కలిసి
# ఉండాలన్నదే అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని... ఇక్కడా జరుగుతుందంటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 3 : వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్య నాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం,

2లో

# అలయ్ బలయ్ తెలంగాణ ఆత్మ

- బండారు దత్తాత్రేయ వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 3 : అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ

2లో



## విద్య, వ్యాపార రంగాల్లో
# జైనుల కీలకపాత్ర

- కీలక వ్యాఖ్యలు చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్
- హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

(ఆకాంక్ష న్యూస్)




హైదరాబాద్, అక్టోబర్ 3 : విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరా బాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మి

2లో

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్




(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 : ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం ఢిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో

2లో

# సిద్దిపేట మట్టిలోనే సేవాగుణం

- అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజలో హరీష్ రావు

(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, అక్టోబర్ 3 : సిద్దిపేట అంటే సేవకు పెట్టింది పేరని, సిద్దిపేట నుంచి ప్రారంభమైన అన్నదానం ఎల్లలు దాటి అమర్‌నాథ్ అయోధ్య వరకు సాగుతుందంటే సిద్దిపేట మట్టి మహిమ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్

2లో





## అందుబాటులోకి
# ఫలక్‌నుమా ఆర్వోబి

- మేయర్‌తో కలసి ప్రారంభించిన మంత్రి పొన్నం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 3 : హైదరాబాద్ నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో, హైదరాబాద్‌లోని పాతబస్తీ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తూ ఫలక్‌నుమా రోడ్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా రైల్వే ట్రాక్‌పై ఇదివరకు ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా మారడం, దానిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో జీహెచ్ఎంసీ దీనికి సమాంతరంగా కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించింది. రూ. 52 కోట్ల 3 లక్షల వ్యయంతో, 360 మీటర్ల పొడవుతో రెండు లైన్లుగా ఈ కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. మొదట నిర్మించిన ఆర్ఓబీ

2లో

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బుద్ధి చెబుతాం
- కరీంనగర్, సిరిసిల్లలపై బిజెపి జెండా ఎగరేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా



(ఆకాంక్ష న్యూస్)

కరీంగనర్, అక్టోబర్ 3 : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు గట్టిగా ఓడించేందుకు ఎదురు చూస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో జరిగిన సమా వేశంలో ఆయన పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని, సిరిసిల్ల జడ్పీ పీఠం కూడా ఈసారి బీజేపీ ఖాతాలో చేరబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు జరగాలని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని సంజయ్ తెలిపారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు నిర్వీర్యమయ్యాయి. నిధులేమీ లేక అభివృద్ధి పనులు ఆగిపోయాయి. గ్రామాల్లో సర్పంచులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. చాలా మంది అప్పులు తీరచేయలేక ఊళ్లను వదిలి నగరాలకు వలస వెళ్లారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పుడు బీజేపీని అధికారంలోకి తెచ్చి అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రజలంతా కసరత్తు చేస్తున్నారని అన్నారు.

2లో



## దామోదర్ రెడ్డికి
# సిఎం రేవంత్ నివాళి

- కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 3 : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు

2లో

# రక్షణశాఖ భూములు అప్పగించండి

- హైదరాబాద్ అభివృద్ధికి అవే కీలకం
- కంటోన్మెంట్ బకాయిలు కూడా చెల్లించండి
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు పొన్నం వినతి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 3 : హైదరాబాద్ నగరంలోని రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని హైదరాబాద్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం అందజేశారు. హైదరాబాద్‌కు వచ్చిన రాజ్‌నాథ్‌కు ఆయన ఘనంగా స్వాగతం పలికారు. అదే సమయంలో వినతి పత్రాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ఆశాభావం వ్యక్తం చేశారు. జంట నగరాల్లో ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రక్షణ శాఖ భూములు ఎంతో ఉపయోగపడతాయని, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల కింద వచ్చే దాదాపు రూ.వెయ్యి కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని రక్షణమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ బకాయిలను సకాలంలో విడుదల చేయడం వల్ల రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని పొన్నం వివరించారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్న మంత్రి పొన్నం.. ఈ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందించిన వినతి పత్రంలో పొన్నం అభ్యర్థించారు. మంత్రి పొన్నం తన లేఖలో రక్షణ శాఖ భూములను ప్రజా ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించేందుకు కేంద్రం సానుకూలంగా ముందుకు రావడంపై ధన్యవాదాలు తెలిపారు. భూమి అప్పగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నగరాభివృద్ధి, పౌర సౌకర్యాల కోసం జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మొబిలిటీ ప్రాజెక్టులకు ఈ భూమార్పిడి అత్యవసరమని గుర్తు చేశారు. అదే విధంగా, గత కొంతకాలంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలంటూ రక్షణ మంత్రిని అభ్యర్థించారు. హైదరాబాద్ అభివృద్ధి దిశలో రక్షణ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం తనకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో పేర్కొన్నారు.

# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

- కీలకం కానున్న రానున్న మూడేళ్లు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 3 : మారుతున్న సమాజానికి అనుగుణంగా చట్టాలు తీసుకుని వచ్చే ఆలోచనలో ప్రధాని మోడీ ఉన్నారని, పాతచట్టాలకు పాతరేయాల్సి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంకా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక సంస్కరణలు తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కొవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కె.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు.

2లో

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

- జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం
- కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 3 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

2లో





# బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

## - నివాళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 3 : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద గవ ర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొ న్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.



# దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

మొదటిపేజీ తరువాయి

కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి

ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

మొదటిపేజీ తరువాయి

అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలంటే అందరం కలసికట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో మోదీ నింపుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్ని ÷ర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు.







# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

## - స్వాగతం పలికిన నేతలు... - జమ్మి పూజలో పాల్గొన్న సిఎం

(ఆకాంక్ష న్యూస్)

నాగర్ కర్నూల్, అక్టోబర్ 3 : దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో.. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.







# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

మొదటిపేజీ తరువాయి

వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

మొదటిపేజీ తరువాయి

మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, తాజా మాజీ సర్పంచులు, ఉద్యోగులే ఈసారి బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తారని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ వర్గాలందరికీ అన్యాయం జరిగింది. హామీలు ఇచ్చి ఒక్కటినీ అమలు చేయలేదు. మహిళలకు నెలనెలా 2500 రూపాయలు, వృద్ధులకు పెన్షన్ పెంపు, రైతులకు రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు భరోసా కార్డులు ? అన్నీ మోసమే అయ్యాయి. ఈసారి ఈ వర్గాలే కాంగ్రెస్ కు బుద్ధి చెప్పబోతున్నారని మండిపడ్డారు. అభ్యర్థుల టిక్కెట్ల విషయంలో బీజేపీ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోందని సంజయ్ తెలిపారు. గెలిచే అవకాశం ఉన్న వారికే టిక్కెట్లు ఇస్తాం. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దు. పార్టీ పదవుల రూపంలో గౌరవం, సహాయం అందిస్తాం. కానీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కష్టపడాలి. పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయని సంజయ్ గుర్తుచేశారు. ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్‌ఎఫ్ నిధులతో రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, బోర్లు ఇవన్నీ మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల వల్లే సాధ్యమయ్యాయి. కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా కూడా రాలేదు. బీఆర్‌ఎస్ గెలిచినా పరిస్థితి మారదు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక నాయకులు, సిరిసిల్ల జిల్లా నాయకుడు సురేందర్ రావు సహా పలువురు నేతలు బండి సంజయ్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు.

# అందుబాటులోకి ఫలక్‌నుమా ఆర్వోబి

మొదటిపేజీ తరువాయి

కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గించేందుకు బల్దియా ఈ రెండు కొత్త లైన్లను నిర్మించింది. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో, కొంతకాలంగా ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్టతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే పాతబస్తీ ప్రయాణికులకు ఊరట లభించింది. ఫలక్‌నుమా కరెంట్ ఆఫీస్ నుంచి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి వల్ల చాంద్రాయణ గుట్ట జంక్షన్ నుంచి ఫలక్ నుమా బస్ డిపో వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# సిద్దిపేట మట్టిలోనే సేవాగుణం

మొదటిపేజీ తరువాయి

రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డు అయ్యప్ప దేవాలయ సమీపంలో నిర్మించ తలపెట్టిన అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి

కత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.

# అలయ్ బలయ్ తెలంగాణ ఆత్మ

మొదటిపేజీ తరువాయి

భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగినట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరాతోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# మద్యం విక్రయాలకు దసరా కిక్కు

మొదటిపేజీ తరువాయి

గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

# అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

మొదటిపేజీ తరువాయి

తెలిసిందే. ఈనేపథ్యం లో తెలంగాణ ప్రజలకు అభినంద నలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారా లను పునరుజ్జీవింప జేయడా నికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు.



# గొర్ల మందపై గుర్తు తెలియని జంతువు దాడి


మంథని (ఆకాంక్ష) : మంథని మండలం గాజులపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గొర్ల మందపై గుర్తుతెలియని జంతువు దాడి సంఘటన జరిగింది. గాజులపల్లి గ్రామానికి చెందిన గంగుల కనకయ్య గొర్ల కాపరి గొర్లు కాసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గుర్తుతెలియని జంతువుల మందపై దాడి చేయగా 9 మేక పిల్లల పీకలను కొరకడంతో అక్కడికక్కడే మృతి చెందాయి చెప్పారు. తనకు తనకు ఉన్న 50 గొర్లతో తన కుటుంబాన్ని గడిపే వానని, గొరే పిల్లలు పెద్దయ్యాక వాటిని అమ్ముకునే వాడినని ఇప్పుడు వాటిని గుర్తు తెలియని జంతువు చంపేయడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని గొర్ల కాపరి అక్కడ వున్నా గ్రామ ప్రజలుకోరారు.



# దసరా పండుగకు రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు

హైదరాబాద్(ఆకాంక్ష ) :దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి.అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతో పాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.

# అమ్మవారికి ముక్కుపుడక సమర్పణ



వరంగల్,సెప్టెంబర్ 03(ఆకాంక్ష న్యూస్): రంగసాయిపేట మహంకాళి అమ్మవారికి బుక్క ఆకాష్ పావు తులం బంగారం ముక్కుపుడక . గురువారం రోజున.సమర్పించడం. జరిగినది బుక్క సాంబయ్య ఉపేంద్ర. ప్రథమ కుమారుడు బుక్క సతీష్ శారద. దంపతుల కుమారుడు అయిన. బుక్క ఆకాష్ మన అమ్మవారి సన్నిధిలో ముక్కుపుడక అందించడం జరిగినది. మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు.మరియు బక్కి శ్యాంసుందర్ మిత్ర బృందం కలిసి అమ్మవారి పూజలు అందుకని అమ్మ వారి ఆశీస్సులు పూర్తిగా మాకు మరియు మిమ్మలను నమ్ముకున్న వారందరికీ. మీ అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ సమర్పించడం జరిగింది.

# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ వేడుకలు

## - రావణ ప్రతిమకు నిప్పంటించిన మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి



రావణవద కార్యక్రమాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో ఉరుసు రంగలీల మైదానం తర్వాత పెద్దఎత్తున ఈ రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. గురువారం విజయదశమి రోజున సాయంత్రం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు కరుణాకర్ బృందంతో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణాసంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. దసరా పండుగ రోజున పాలపిట్టలను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఆనాడు రావణుడు సీతను అపహరించి చేస్తున్న ఆగడాలను అరికట్టడానికి శ్రీరాముడు రావణుడిని సంహరించారని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. రంగసాయిపేటలో ఇంత పెద్ద ఎత్తున రావణవద కార్యక్రమాన్ని గత 41 సంవత్సరములుగా నిర్వహిస్తున్నందుకు ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా లైటింగ్ సౌకర్యంతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సంవత్సరం కొత్తగా ఎల్ఈడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ స్థానిక పెద్దలందరి సహకారంతో ఈ రావణవద కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర డిపార్ట్మెంట్ల ద్వారా అన్ని ఏర్పాట్లు చేయించినందులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ముందు ముందు కూడా ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ రావణవధ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయకులు మంతెన సునీత, మీసాల ప్రకాష్, దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, మడుపోజు రామ్మూర్తి, శంకేసి వెంకటేశ్వర్లు, భక్కి వంశీ, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, ఏలుగు అశోక్, పస్తం బిక్షపతి, పాకాల రాజేందర్, కంచ రమేష్, గుండు నవీన్ కుమార్, వంగరి శ్రీనివాస్, ఆడెపు రఘు, దేవునురి వెంకటేశ్వర్లు, కన్నబోయిన కుమార్, అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో రావణ దహనం

## - చెడుపై మంచి సాధించిన విజయమే దసరా

## - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు



వరంగల్ జిల్లా,వర్ధన్నపేట / సెప్టెంబర్ (ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో విజయదశమి పండుగ సందర్భంగా నిర్వహించిన రావణ దహనం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట శాసన సభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు హాజరయ్యారు. రావణుడి భారీ ప్రతిమను దహనం చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దసరా పర్వదినం సందర్భంగా ఇల్లంద గ్రామంలో ఏర్పాటు చేసిన రావణవధ కార్యక్రమంలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా విజయానికి చిహ్నంగా జరుపుకుంటారని తెలిపారు. "దసరా అనేది కేవలం పండుగ మాత్రమే కాదు, ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేసే గొప్ప ఘట్టం. రావణ సంహారం ద్వారా దుష్టశక్తులపై ధర్మం గెలిచిన పవిత్ర సందర్భం ఇది," అని అన్నారు.

**ప్రజలకు శుభాకాంక్షలు:**

ప్రజలందరూ ఈ పండుగ స్ఫూర్తిని కొనసాగించాలని, తమ జీవితాల్లో ఉన్న చెడును, ప్రతికూలతలను జయించి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పట్టణ ప్రజలు.రావణ దహనాన్ని తిలకించేందుకు వచ్చిన రామ్ లీలా ప్రాంగణం సందడిగా మారింది..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# ఎమ్మెల్యే పుల్లారాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రావణ వధ వేడుకలు

జనగామ టౌన్:అక్టోబర్:03 (ఆకాంక్ష న్యూస్):జనగామ పట్టణంలోని స్థానిక బతుకమ్మ కుంటలో ఈరోజు దసరా సందర్భంగా రావణ వధ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా రావణువద కార్యక్రమాన్ని ఇలాగే సంబరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు దసరా పండుగ చెడుపై మంచి కొరకే సంకేతం అని గుర్తు చేశారు సమాజంలో మంచి ఆలోచనలు సాంప్రదాయాలు విస్తరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య గారు కార్యక్రమానికి హాజరయ్యారు.



# శ్రీసోమేశ్వర ఆలయానికి వెండి శంఖదార సమర్పించిన భక్తుడు

జనగామ జిల్లా/పాలకుర్తి అక్టోబర్,3 (ఆకాంక్ష న్యూస్) : శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి శుక్రవారం వెండి శంఖదార భక్తుడు సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో అభిషేకం నిర్వహించడానికి హైదరాబాద్ కు చెందిన భక్తుడు మెతుకు సంతోష్ కుమార్ - సుధ దంపతులు రూ.60,000 విలువైన 500 గ్రాముల మిశ్రమ వెండి తో శంఖదార తయారు చేయించి ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్,మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




# విజయదశమి సందర్భంగా,చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించిన వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబు

వరంగల్:వర్ధన్నపేట అక్టోబర్ 03(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో విజయదశమి(దసరా) పండగ సందర్భంగా వర్ధన్నపేట ?పోలీస్ స్టేషన్ ఆవరణను అలంకరించి, ఎస్.ఐ సాయిబాబు కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ?పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే తుపాకులు, వాహనాలు, ఇతర పనిముట్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.? ముఖ్య అతిథిగా ఏసీపీ అంబటి నర్సయ్య,సీఐ శ్రీనివాస్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, పోలీసు సిబ్బందికి విజయదశమి(దసరా) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ మేరుగు రాజు,సిబ్బంది సోము నాయక్ హరి దామోదర్, శ్రీకాంత్,అజయ్,రంజిత్,ఉదయ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బహదూర్ శాస్త్రి గారి విగ్రహానికి తెలంగాణ రైల్వే ఆధ్వర్యంలో శాస్త్రి గారి విగ్రహానికి రంగులు వేయించి వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది





వరంగల్,ఖాజీపేట,సెప్టెంబర్ 3(ఆకాంక్ష న్యూస్): " భారతదేశం రెండో ప్రధానమంత్రి నిజాయితీకి నిదర్శనమైన స్వర్గీయ శ్రీ లాల్బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2 వ, తేదీన కాజీపేట్ రైల్వే క్వార్టర్స్ కూడలిలో గల లాల్ బహదూర్ శాస్త్రి గారి విగ్రహానికి తెలంగాణ రైల్వే జెఏసి ఆధ్వర్యంలో శాస్త్రి గారి విగ్రహానికి రంగులు వేయించి వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైల్వే ఛైర్మెన్ కొంద్ర నర్సింగారావు మాట్లాడుతూ... మన దేశ స్వాతంత్ర ఉద్యమంలో శాస్త్రి గారు 9 సంవత్సరాలు జైలు జీవితం గడిపారని, నిరుపేద కుటుంబం నుండి దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎధిగారని నిస్వార్థ సేవతో నీతిగా పరిపాలించి ఒక స్వంత ఇళ్ళుకూడా నిర్మించుకోని ప్రధానమంత్రి గా నీతి నిజాయితికి మారుపేరుగా నిలిచారాని అన్నారు. రైల్వే కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ... భారతదేశ తొలి రైల్వే మంత్రివర్యులు గా కొనసాగుతున్న సమయంలో... మహబూబ్నగర్ జిల్లాలో రైలు ప్రమాదం జరుగగా... ప్రమాదానికి భాద్యత వహిస్తూ రైల్వే మంత్రిపదవికి రాజీనామా చేసి వారి హుందాతనాన్ని నిరూపించుకున్న మహనీయుడు, దేశానికి రక్షకుడు సైనికుడు అయితే... దేశ ప్రజలకు అన్నంపెట్టే వాడు రైతు కాబట్టి జై జవాన్...! జై కిసాన్... నినాదాన్ని ఇచ్చారాని వారి స్ఫూర్తితో... దేశప్రజలు, యువత స్ఫూర్తిగా తీసుకోని నిజాయిగా నాపుచుకోవాలని అన్నారు. కార్యక్రమం లో గుజ్జుపు సుధాకర్, శ్రీనివాస్, రమేష్, నగేష్, ఎప్పేజర్, తిరుపతి, మూర్తి, రవీందర్, కరుణాకర చారి తదితరులు పాల్గొన్నారు. – దేవులపల్లి రాఘవేందర్ " కన్వీనర్ "తెలంగాణ రైల్వే

# జీఎస్టీ పన్నుల తగ్గింపుతో రైతులకు ప్రయోజనం

**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**













కర్నూలు,(ఆకాంక్ష న్యూస్)అక్టోబర్ 3 : జీఎస్టీ పన్నుల తగ్గింపులో భాగంగా ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాల ధరలు తగ్గడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు జీఎస్టీ పన్నుల తగ్గింపుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్లు, వ్యవసాయ ఉపకరణాలపై జీఎస్టీ పన్నుల తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు ప్రయోజనం కల్గించే విధంగా జీఎస్టీ పన్నుల తగ్గింపు జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రజలకు జీఎస్టీ పన్నుల తగ్గింపుపై అవగాహన కల్పిస్తున్నారు. నిత్యావసర సరుకులతో పాటు వ్యవసాయ పరికరాలు, కార్లు, బైక్, ట్రాక్టర్ ల మీద కూడా జీఎస్టీ పన్నులు తగ్గాయన్నారు..దుకాణదారులు పాత రేట్లకు అమ్మితే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.. నిత్యావసర సరుకులకు సంబంధించి జీఎస్టీ పన్ను తగ్గించడంతో ప్రతి నెల కుటుంబానికి 1000 రూపాయలు ఆదా అవుతుందన్నారు.. షాపింగ్ కి వెళ్ళిన సమయంలో వస్తువులు పాత రేట్లకు అమ్ముతున్నారా? కొత్త రేట్లకు అమ్ముతున్నారా? అనే విషయాన్ని పరిశీలించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.. హెల్త్ ఇన్సూరెన్స్ మీద కూడా జీఎస్టీ పన్ను తగ్గించారని కాబట్టి ప్రజలందరూ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు... రైతులు వారి పొలాలలో మొత్తం ఒకటే పంట వేయకుండా వేరువేరు పంటలు వెయ్యాలని కలెక్టర్ రైతులకు సూచించారు... ఈ సందర్భంగా రైతులు పంట మార్పిడి చేసుకోవాలని, ఒకటే పంట వేయకుండా రెండు,మూడు రకాల పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పురుగుమందులు ఎక్కువగా వాడకుండా సహజ వ్యవసాయం చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. లైవ్ స్టాక్ మిషన్ కింద లోన్లు తీసుకొని పాడి పశువులను పెంచుకొని ఆదాయం మరింత పెంచుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. జిల్లాలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, పిల్లలను చదివించాలని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు.. బ్రిడ్జి నిర్మించాలని, డ్రెయిన్లు శుభ్రం చేయించాలని, తదితర సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి కృషి చేయండి

**- నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్. సుబ్రమణ్యం**

**- రూ1.5 కోట్ల తో చిప్పగిరి బ్లాక్ అభివృద్ధి కి చర్యలు**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



కర్నూలు, (ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 3 : జిల్లాలలో గుర్తించబడిన ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధి కృషి చేయాలని నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీ నీతి ఆయోగ్ కార్యాలయం నుండి నీతి ఆయోగ్ సీఈవో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఈ.వో మాట్లాడుతూ... ఎంపవర్ కమిటీ నిర్ణయం మేరకు చిప్పగిరి ఆస్పిరేషనల్ బ్లాక్ కు కేటాయించిన 1కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నిర్దేశించిన కాల వ్యవధిలో చిప్పగిరి మండలంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలి. నిర్దేశించిన కాల వ్యవధిలో చిప్పగిరి మండలంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. నీతి ఆయోగ్ ద్వారా చిప్పగిరి ఆస్పిరేషనల్ బ్లాక్ కు రూ.1.50 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు..అంగన్వాడీల అభివృద్ధికి రూ.35 లక్షలు , గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా అభివృద్ధి పనులకు రూ.95 లక్షలు, పాఠశాలల అభివృద్ధికి రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ భారతి , జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, డిపిఓ భాస్కర్, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహార్, డీఈవో శామ్యూల్ పాల్, ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, ఐ సి డి ఎస్ పిడి విజయ, ఎల్డిఎం రామచంద్రరావు , డిడి గ్రౌండ్ వాటర్ సన్నన్న, జిల్లా అస్పిరేషనల్ బ్లాక్స్ మండల కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు











ఒంగోలు, (ఆకాంక్ష న్యూస్): అక్టోబర్ 3 : కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై పార్లమెంట్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, శ్రీ కందుల నారాయణ రెడ్డి, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డా గొట్టిపాటి లక్ష్మీ, ఎంపిపి లు, జడ్పిటిసి లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుచున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, పీఎం గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు గృహాల మంజూరు, జల జీవన్ మిషన్ కార్యక్రమం అమలు మరియు అమృత్ 1, 2 పథకాల ద్వారా ప్రజలకు త్రాగునీటి పథకాలు అమలు, పంచాయతీరాజ్ , జాతీయ రహదారులు, పీఎం సూర్య ఘర్ పథకం అమలు తదితర లక్ష్యాల పురోగతి పై శాఖల వారీగా సమీక్షించడంతో పాటు గత సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 42 రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వివిధ పథకాల కింద చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి, చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలు, అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎంపి ల్యాడ్స్ కింద మంజూరయ్యే పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసే అంశం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కోటి గృహాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం పటిష్టంగా అమలు జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపి, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్రీ రాజాబాబు మాట్లాడుతూ, ఈ దిశ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఏఏ సమస్యలను, అంశాలను ప్రస్తావించారో, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.





# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**- రామగుండం సిపీ అంబర్ కిషోర్ ఝా**

**- కమీషనరేట్‌లో ఆయుధ, వాహన పూజలు**

(ఆకాంక్ష న్యూస్)

కోల్ సిటి (గోదావరిఖని), అక్టోబర్ 3 : విజయదశమి పండుగ అందరికీ విజయాలు చేకూర్చాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. అదేవిదంగా ఈ విజయదశమి పండుగ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిది పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ ల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ అన్ని రంగాలలో అగ్రభాగంలో ఉండాలని సిపిఆకాంక్షించారు.పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో గురువారం సిపి ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా సిపి. మాట్లాడుతూ శక్తి కి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం, రామగుండం పోలీస్ కమిషనరేట్ స్థాయి మరింత పెరిగేలా పని చేయాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్,ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, సిసి హరీష్, ఎస్ఐ, ఆర్ఎస్ఐ లు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం మంజూరు హర్షించదగ్గ విషయం

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

(ఆకాంక్ష న్యూస్)

జగిత్యాల, అక్టోబర్ 03 : భారత ప్రభుత్వం జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యాబోధనను జగిత్యాల ప్రాంతంలోని ఉద్యోగుల పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో సిబిఎస్సీ సిలబస్ అందుబాటులోకి తీసుకురావడంతో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం లభిస్తుందని చెప్పకతప్పదని పేర్కొన్నారు. భారత పౌరులందరికి విద్యనందించాలనే సంకల్పంతో భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 21ఏ విద్యా హక్కును ప్రాథమిక హక్కుగా పేర్కొన్న నేపథ్యంలో, 2009 లో అప్పటి యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో భారతదేశంలోని 06-14 ఏళ్ల వయసు పిల్లలందరికీ ఉచిత, నిర్బంద విద్యాబోధన అందించేందుకు, విద్యా హక్కు చట్టాన్ని రూపొందించి, సమాజంలోని అట్టడుగు వర్గాల పిల్లలందరికి విద్యనందించేందుకు బాటలు వేశారని తెలిపారు. దేశ వ్యాప్తంగా విద్యలో సమానత్వం, జాతీయ సమైక్యత పెంపొందించడంతోపాటు విధి నిర్వహణలో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీపై తరలివెళ్లే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు స్థిరమైన నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో 1963 లో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాలు సిబిఎస్సీ సిలబస్ తో దేశ వ్యాప్తంగా నాణ్యమైన విద్యా బోధన అందిస్తూ, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు వరంగా మారిందని చెప్పకతప్పదన్నారు.



జగిత్యాల జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానికులకు ప్రాధాన్యతతో ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా సౌకర్యాలు కల్పిస్తూ, జగిత్యాల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నూతన పనులు ప్రారంభం


(ఆకాంక్ష న్యూస్)

మందమర్రి, అక్టోబర్ 03 : ఏరియాలోని కాసీపేట 1 ఇంక్లైన్ లో నూతన పని ప్రదేశాలకు అనుమతులు లభించడంతో ఆ పనులను శుక్రవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ప్రారంభించారు. గనిలోని 3ఎస్-13, 4ఎస్-13 రెండు డిస్ట్రిక్ట్ లకు అనుమతులు లభించగా, వాటికి సంబంధించిన పనుల ప్రారంభోత్సవానికి ఏరియా జిఎం ముఖ్యఅతిథిగా హాజరై, పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన గనిలో పని ఉత్పత్తి తీసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలను, రక్షణతో కూడిన ఉత్పత్తిని వెలికి తీసి, సింగరేణికి మంచి పేరు తీసుకురావడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. కాసీపేట గని ఎన్నో రికార్డులను సృష్టించిందని, మరలా గనికి పూర్వ వైభవం తీసుకురావడానికి ఉద్యోగులు పనిచేయాలన్నారు. ఆలోచించి, ఓపికతో అనుభవం కలిగిన వారి సలహాలతో పని చేయాలని సూచించారు. క్రమశిక్షణకు కాసీపేట గనుల ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని గుర్తు



చేశారు. సరైన పనిముట్లు ఉపయోగించి, నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. గనులలో ఉద్యోగుల గైర్హాజరు శాతం అధికంగా ఉందని, ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించి, కుటుంబానికి అండగా నిలవాలని, విధులకు రాకపోవడం వల్ల ఆర్థికంగా వెనుక బడిపోతామని, అదేవిధంగా దాని ప్రభావం సంస్థ ఉత్పత్తి పై సైతం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ డి రాంబాబు, గని మేనేజర్ డి సతీష్, గని రక్షణాధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సర్వేయర్ ప్రభాకర్, ఇంజనీర్ రామకృష్ణ లు పాల్గొన్నారు.





# సమరానికి సై... స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**- అవకాశం వేరు... ఆత్మసంతృప్తి వేరు...**

**- ప్రజల గుండెల్లో నిలిచినవాడే నిజమైన నాయకుడు.**

**- భవిష్యత్తు మనది... భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుద్దాం**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

(ఆకాంక్ష న్యూస్)

వనపర్తి, అక్టోబర్ 03 : సమరానికి సై అంటూనే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపు నిచ్చారు. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో ఉమ్మడి పెబ్బేరు మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యచైతన్యవంతులు అని వాళ్లకు అన్ని తెలుసు అని మన సేవాభావం, మన ప్రవర్తన, ప్రజల కోసం పోరాడే స్ఫూర్తి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండి మనల్ని ఆదరిస్తారని అన్నారు. ఎన్నికలో డబ్బులు ప్రధానం కాదని ప్రజా సమస్యల పట్ల పోరాడే మనస్తత్వం ఉండాలని హితోపదేశం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ఆశయంతో పాటు ప్రజలలో చైతన్యం తెచ్చి డబ్బు ప్రభావం తగ్గించాల్సిన బాధ్యత కూడా మనది అని అన్నారు. మీ అభ్యర్థిని మీరే నిర్ణయించండి. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకొనే వ్యక్తులను గుర్తించండి. మీ అభిప్రాయాన్ని గౌరవించే బాధ్యత నేను తీసుకుంటాను అని నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. టార్చ్ లైట్ వేసి వెదుకుతున్నారు కెసిఆర్ ఏడ అని కారు గుర్తుకు ఓటు వేద్దామని అంటూ నిరంజన్ రెడ్డి కార్యకర్తలకు మనో ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ ఆద్యక్షులు గట్టు యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు, వెంకటస్వామి,పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి,వైస్ చైర్మన్ కరేస్వామి,మాజీ జెడ్.పి.టి.సి పెద్దింటి వెంకటేష్, విశ్వరూపం, హరిశంకర్ నాయుడు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తున్న వృద్ధురాలికి కౌన్సిలింగ్

**- మేమున్నాం అని భరోసా కల్పించిన వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి**




(ఆకాంక్ష న్యూస్)

కోల్ సిటి (గోదావరిఖని), అక్టోబర్ 3 : గోదావరిఖని పట్టణంలో విట్టల్ నగర్ కు చెందిన ఒక వృద్ధురాలు ఆత్మహత్య చేసుకోవాలని గోదావరి నది తీరానికి వెళ్లే ప్రయత్నం చేసింది. ఈ విషయం తెలుసుకున్న గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆ వృద్ధురాలికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు మేము ఉన్నామని భరోసా కల్పించారు.గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ చెందిన వృద్ధురాలు శుక్రవారం తన పిల్లలు పట్టించుకోవడం లేదని, భారంగా ఉండటం ఇష్టం లేక మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణయించుకుంది. ఆటో ఎక్కి గోదావరి నది వద్దకు తీసుకొని వెళ్ళు తాను చనిపోతా అని ఆటో డ్రైవర్ తో ఆ వృద్ధురాలు తన గోడు వెళ్ళబోసుకుంది.దాంతో చాకచక్యంగా స్పందించిన ఆటో డ్రైవర్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చాడు. దాంతో రిసెప్షన్ సిబ్బంది వృద్ధురాలిని గోదావరి ఖని వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ ఇంద్రసేనారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే స్పందించిన సీఐ వృద్ధురాలుకు నీకు మేము ఉన్నామని పిల్లలు పట్టించుకోకపోయినా మాతో ఉండవచ్చని భరోసా కల్పించారు . చనిపోవడం సమస్య కాదని చెప్పి విఠల్ నగర్ ప్రాంతం లోని ఒక ప్రజా ప్రతినిధి తో మాట్లాడి వాళ్ళ ఇల్లు, కుటుంబం సభ్యుల వివరాలు తెలుసుకొని ఎస్ఐ అనూష , బ్లూ కోల్ట్స్ సిబ్బంది నీ పంపించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.





# గాంధీజీ బాటలో శాంతియుతంగా తెలంగాణ సాధించిన కేసీఆర్

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి**

(ఆకాంక్ష న్యూస్)

కోల్‌సిటి (గోదావరిఖని), అక్టోబర్ 3 : గాంధీజీ బాటలో శాంతియుతంగా తెలంగాణను కేసీఆర్ సాధించారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ అహింస మార్గంలో భారత దేశ స్వాతంత్రం సాధనకు కృషి చేశారనిఅన్నారు. అదేవిధంగా గాంధీ బాటలో శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడిగా కెసిఆర్ నిలిచిపోతాడని అన్నారు. స్వరాష్ట్ర తెలంగాణను పదేళ్లపాటు పాలించి రైతులు ప్రజలకు కెసిఆర్ తెలంగాణ 'బాపు'లా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ మాయమాటలతో అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను అరిగోశ పెడుతున్నారని బంగారు తెలంగాణకు మళ్ళీ కెసిఆర్ బాపు రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు గ్రామ రైతులు, ప్రజలు సిద్ధమయ్యారని హరీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జాహిద్ పాషా, అనుముల కళావతి, పర్స స్వాతి, కడమండ శ్రీహరి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండ సురేష్, అల్లి గణేష్, గొర్రె నర్సింగరావు, ఎండి మోయిన్, బొట్లపోచం తదితరులు పాల్గొన్నారు.

# విరోచిత పోరాటాలతో అకాడ ప్రదర్శన

**- కర్రసాముతో ఆకట్టుకున్న కందుల సంధ్యారాణి**



(ఆకాంక్ష న్యూస్)

కోల్ సిటి (గోదావరిఖని), అక్టోబర్ 3 : విజయదశమి పండుగ సందర్భంగా గోదావరిఖనిలో జై భారత్ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అకాడ ప్రదర్శన విరోచిత పోరాటలతో అందరినీ ఆకట్టుకుంది. దాదాపు గత 40 సంవత్సరాలుగా వస్తాద్ మచ్చ శంకర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అకాడ సంప్రదాయ పోరాట కళలను పరిరక్షిస్తూ, కొత్త తరానికి నేర్పిస్తూ వస్తోంది. ఈ ప్రదర్శనలో బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని కర్రసాము చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, "ప్రాచీన యుద్ధ కళలు కేవలం సంప్రదాయంగా కాకుండా, మహిళల ఆత్మరక్షణకు, సమాజంలో ధైర్యం పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువత ఈ కళలను నేర్చుకోవడం సమయానుకూలం" అని అన్నారు. ఈ అకాడలో ప్రదర్శనతో పాటు, ఆసక్తి ఉన్నవారికి యుద్ధకళల శిక్షణ కూడా అందిస్తున్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా, వారి ఆత్మరక్షణకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయుక్తమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో అకాడ కెప్టెన్లు శ్రీనివాస్, విశ్వాస్, దామోదర్, జనగామ శ్రీనివాస్, సమ్మయ్యతో పాటు సుమారు 70 మంది మహిళలు, చిన్నపిల్లలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రధాన చౌరస్తా వద్ద ఊరేగింపుగా నిర్వహించిన ఈ ప్రదర్శనకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రోత్సహించారు.

# ఈనెల 5న అలాయ్ బలాయ్ కార్యక్రమం విజయవంతం చేయండి


**సామాజిక ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ**

(ఆకాంక్ష న్యూస్)

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 0 3: సామాజిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 5న ఆదివారం స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆహ్వాన సమితి అధ్యక్షులు బండారి రాజమల్లుతో కలిసి మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వివిధ సామాజిక వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. వైషమ్యాలు మరచి ఆత్మీయ సోదర భావంతో అందరమూ ఒకటే అనే భావనను ప్రతి హృదయంలో పెంపొందించుటకు ఈ అలాయ్ బలాయ్ దోహదపడుతుందని అన్నారు. వ్యక్తి సంస్కరణ సామాజిక పరివర్తనకు మూలమని బోయ కులానికి చెందిన వాల్మీకి మహర్షి పరివర్తన ద్వారా మారడం జరిగిందని, తద్వారా రామాయణం అనే మహాకావ్యాన్ని సమాజానికి అందించిన మహనీయుడయ్యాడని అన్నారు. అలాగే కబీర్ దాస్, తుకారం, బసవప్ప, సంత్ రవిదాస్, స్వామి వివేకానంద, జ్యోతిరావు పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ హెడ్గేవార్ లాంటివారు ఎందరో తాము ఎంచుకున్న మాధ్యమాల ద్వారా సమాజంలో



వ్యక్తుల సంస్కరణకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేసారు. 50 కుల సంఘాల ప్రతినిధులు, దాదాపు 500 మంది ఆదివారం జరిగే ఈ అలాయ్ బలాయ్ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వంటకాలు అందించనున్నామని, అధిక సంఖ్యలో అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షెడ్యూల్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో వివిధ సామాజిక వర్గాల సంఘ అధ్యక్షులు సబ్బు మల్లయ్య, పాల్గొన్నారు.





# దుర్గామాత నిమజ్జన యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

మెదక్, అక్టోబర్ 03 : పాపన్నపేట మండలంలోని కొడపాక, సీతానగర్ గ్రామాల్లో శుక్రవారం రోజు దుర్గామాత నవరాత్రి ఉత్స వాల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. దుర్గామాత నిమజ్జనం శోభాయాత్రలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి,మండల నాయకులతో కలసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళతో కలసి కోలాటం ఆడి సందడి చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దుర్గామాత శోభయాత్ర పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్, మాజీ సర్పంచ్‌లు సంగప్ప, సంజీవ రెడ్డి, బద్రి మల్లేశం, వెంకట్ రాములు, నాయకులు కాశీనాథ్ రావు, బెజగం శంకర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, భూషణం, చారి, భాషప్ప, కృష్ణ, సాయి వర్ధన్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, అక్టోబర్ 03 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబ్బారి ఎర్ర అశోక్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లకు తీసుకువచ్చిన 42 శాతం రిజర్వేషన్లను బిజెపి పార్టీ స్వాగతిస్తుందని, కానీ కాంగ్రెస్ పార్టీ దగ్గరి వ్యక్తులు కోర్టులో కేసులు వేసి, ఎన్నికలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి, ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక



సంస్థలను నిర్వీర్యం చేసి, గ్రామాలను అభివృద్ధి చేయకుండా వదిలేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని, అన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బిజెపి పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల ప్రకటించిన విధంగానే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొయ్యల ఏమాజీ, గాజుల ముఖేశ్ గౌడ్, ముత్తె సత్తయ్య, కమలాకర్ రావు, పట్టి వెంకటకృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, పులగం తిరుపతి, మంత్రి రామయ్య, బెడద సురేష్, నాగేశ్వర్ రావు, శైలేందర్ సింగ్ లు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 3 : స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అహింస, శాంతి మార్గాలతో ఉద్యమించి స్వాతంత్ర్యాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ ఆచరించి చూపిన అహింస, శాంతి, సత్యం మార్గాలు అందరికీ ఆచరణీయమని తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జైలు నుండి బయటికి వచ్చాక సమాజానికి మంచి చేయాలి...

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

(ఆకాంక్ష న్యూస్)

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 03 : జైలు జీవితం నుండి బయటికి వచ్చిన తర్వాత సమాజానికి మంచి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఖైదీలకు సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆమె జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం సంపాదించే క్రమంలో మహాత్మా గాంధీ అనేకసార్లు జైలుకు వెళ్లారని, సత్రాగ్రహం ద్వారా స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ కృషిని పదిమందికి చాటి చెప్పాలని తెలిపారు.ఖైదీలు జైలు జీవితాన్ని అనుభవంగా, ప్రేరణగా తీసుకొని సమాజంలో అడుగుపెట్టిన తర్వాత పదిమందికి సహాయం చేసే విధంగా మెలగాలని పిలుపునిచ్చారు. జైలులో సమయాన్ని వృధా చేయకుండా లైబ్రరీలో ఉన్న పుస్తకాలను చదవాలని, చదువు ద్వారానే ఆలోచన పెరుగుతుందని, అది మంచికి ఉపయోగపడేలా మలుచు కోవాలని చెప్పారు.ఏది నేర్చుకోవాలన్న కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలని, ప్రతి మనిషికి ఒకసారి అవకాశం వస్తుందని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయిన తర్వాత సుఖపడుతారని, వయసు పెరిగే కొద్దీ బాధ్యత పెరుగుతుందని, కుటుంబ సభ్యులు మనమీద ఆధారపడే పరిస్థితి ఉంటుందని అన్నారు. అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా జైలర్ ప్రమోద్, బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు రామగిరి వద్ద ఉన్న గాంధీజి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి హాజరయ్యారు.



# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 3 : కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో గురువారంనాడు జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అడిషనల్ డీసీపీ భీంరావు, మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, సత్యం, అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనేక దేశాలు నేటికీ ఆయన మార్గాలను అనుసరిస్తున్నాయని తెలిపారు. మనం కూడా మహాత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ, వాటిని ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ జానిమియాతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్ దుర్గామాత ఆలయంలో ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు

**- హెూమ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న జిఎం రాజేశ్వర్ రెడ్డి**
**- దసరా సందర్భంగా ఘనంగా జమ్మి పూజ**
**- దుర్గామాతను దర్శించుకుని తరించిన భక్తులు**

(ఆకాంక్ష న్యూస్)

భూపాలపల్లి, అక్టోబర్ 3 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ లో నెలకొని ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గా మాతా ఆలయంలో ఘనంగా నిర్వహించిన దేవి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా ముగిసాయి. శుక్రవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నవ దుర్గా దేవి హెూమ పూర్ణాహుతి కార్యక్రమంతో ఈ ఉత్సవాలకు ముగింపు పలికారు. కాగా అమ్మవారికి జరిపిన ప్రత్యేక పూజలతో పాటు హెూమ పూర్ణాహుతి కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులయ్యారు. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడానికి జిఎం ఉదయాన్నే తన సహధర్మ చారిణితో ఆలయానికి రావడం జరిగింది. పూజా కార్యక్రమాల్లో, హెూమ పూర్ణాహుతి కార్యక్రమంలో జిఎం దంపతులు ఆద్యంతం భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా అత్యంత వైభవంగా



పూజలందుకున్న, అత్యంత మహిమ కలిగిన పార్వతి, పరమేశ్వరుని రూపాలైన రెండు బ్రహ్మ కలశాలను ఆలయ కమిటీ జిఎం దంపతులకు అందించారు. దేవి నవరాత్రులలో అమ్మవారికి నిత్య పూజలు, నిత్య హెూమం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. నవరాత్రులలో అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన మూడవ రోజు ఆలయ కమిటీ వారు మహా అన్నప్రసాదా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో ఏరియా జిఎంతో పాటు వర్క్ షాప్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అలాగే దసరా పండగ సందర్భంగా గురువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు ఘనంగా పూజలు నిరహించారు. ఈ పూజా కార్యక్రమానికి వర్క్ షాప్ ఉద్యోగులతో పాటు పట్టణంలోని అమ్మవారి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాగా దేవి శరన్నవరాత్రోత్సవాలను, మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ఆర్థికంగా, శారీరకంగా తమ సహకారం అందించిన ఏరియా వర్క్ షాప్, ఆటో వర్క్ షాప్ ఉద్యోగులందరికీ ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.



# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**- అదనపు కలెక్టర్ డి.వేణు**
**- గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి**
**- గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

(ఆకాంక్ష న్యూస్)

పెద్దపల్లి, అక్టోబర్ 03 : మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు జెన్ కోకు నైనీ గని నుండి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు

**- సింగరేణి సీఎండితో తమిళనాడు జెన్ కో ఎండి చర్చలు**
**- నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 3 : సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషనుకు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కోతో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండి ఎం.గోవిందరావు సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండి ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ స్పందిస్తూ..ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు



చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కోతో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండి ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండి ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ పాలంటుకు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోందని, తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరిందన్నారు. ఈ నేపథ్యంలో నైని బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్ ) బి.వెంకన్న జాదవ్, జీఎం (కో-ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# శాంతి మార్గం ద్వారానే సమాజంలోని సమస్యలు అధిగమించొచ్చు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

(ఆకాంక్ష న్యూస్)

పెద్దపల్లి, అక్టోబర్ 03 : మహాత్మా గాంధీ చూపిన అహింసా, శాంతి మార్గం ద్వారానే సమాజంలో ఉన్న సమస్యలు, విభేదాలు, వత్తిడులను అధిగమించొచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాక, అహింసా సిద్ధాంత పితామహుడని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా అహింసా సిద్ధాంతం, స్వచ్ఛతా ఉద్యమం వంటి అంశాలను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడంలో గాంధీ కృషి మరువలేనిదని అన్నారు.

# భూపాలపల్లి ఏరియా భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రణాళిక

**- ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించిన జనరల్ మేనేజర్.**

(ఆకాంక్ష న్యూస్)

భూపాలపల్లి, అక్టోబర్ 3:రాబోయే ఐదు సంవత్సరాలకు సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్ల భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన కోసం ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్ల ముఖ్య అధికారులందరూ పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం చర్చించారు. ఈ సందర్భంగా జిఎం అధికారులతో సింగరేణి కంపనీ వ్యాప్తంగ 100 మిలియన్ టన్నులు, భూపాలపల్లి ఏరియాలో 100 లక్షల టన్నులు సాధించే దిశగా అవసరమగు చర్యల కోసం చర్చించారు. అలాగే ఏరియాలో, సంస్థలో చేపట్టవలసిన కొత్త ఆవిష్కరణల కొరకు తీసుకోవాల్సిన చొరవ, రానున్న ఐదు సంవత్సరాలకు ప్రణాళికలు, వ్యూహ రచనలతో పాటు నష్టాలు తగ్గించుట, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచే విధానం గురించి కూడా



చర్చించారు. అంతేకాకుండా, పెండింగ్ పనుల పరిశీలన, ఖర్చులు తగ్గించడం, మంచి ప్రణాళికలను అనుసరించడం తదితర అంశాలపై అన్ని గనులు, డిపార్ట్ మెంట్ల ఉన్నత అధికారులతో విస్తృతంగా జనరల్ మేనేజర్ చర్చించారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్ఓటూజిఎం ఎస్.కవీంద్ర, ఏజిఎం( సివిల్) రవికుమార్, ఓసిటూ పిఓ శ్యాంసుందర్, ఓసిత్రీ పివో బిక్షమయ్య, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జివిఎల్ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి, డీజీఎం (ఎఫ్ అండ్ ఏ) పి.రాజేశ్వర్, వివిధ గనుల డిపార్ట్ మెంట్ల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు

# ఆరోగ్యం

## మందు కొట్టకున్నా మీ లివర్ కు ముప్పే..



ప్రతిఏటా ఏప్రిల్ 19న వరల్డ్ లివర్ డేని జరుపుకుంటారు. కాలేయ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడం, కాలేయ ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేయడం దీని ఉద్దేశ్యం. మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన, అతిపెద్ద అంతర్గత అవయువం. అనేక కీలక విధులను నిర్వహిస్తూ మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. మనం తినే ఆహారం, పీల్చే గాలి, శరీరం ఉత్పత్తి చేసే వ్యర్థ పదార్థాలు, విషపూరితాలను కాలేయం ఫిల్టర్ చేసి శుద్ధి చేస్తుంది. రాత్రింబగళ్లు కష్టపడుతూ ఉండే కాలేయం ఒక్కసారి పనిచేయడం కొంచెం తగ్గిందంటే..మన మొత్తం ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది.అయితే చాలామంది తరచుగా ఎక్కువగా మద్యం తాగడం వల్లనే లివర్ డ్యామేజ్ అవుతుందని..నేను మందు తాగను కదా నాకేం ప్రాబ్లం ఉండదు అని అనుకుంటుంటారు. అయితే అలా మీరు కూడా అనుకుంటే పొరబడినట్లు. వాస్తవానికి ఆల్కహాల్ ఒక్కటే కాదు..మనం చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు కూడా మన లివర్ ని నెమ్మదిగా నాశనం చేస్తాయి. మందు తాగని వాళ్లలో కూడా కాలేయం దెబ్బతినడానికి గల 5 ముఖ్య కారణాలను ఇప్పుడు చూద్దాం.

ఈ 5 కాలేయాన్ని దెబ్బతీస్తాయి డాక్టర్ల అభిప్రాయం ప్రకారం మందు తాగితేనే కాలేయ సంబంధిత వ్యాధులు రావు..మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మన కాలేయ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్(%చిూఖీణ%)అనేది ఇటీవల కాలంలో పెద్ద ఆరోగ్య సమస్యగా మారిపోయిందని డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఊబకాయంతో బాధపడేవాళ్లు, అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నోళు ..డయాబెటిస్ ఉన్నోళ్లకు, సరైన ఆహారం తీసుకోని వారిలో కూడా ఇది వస్తుందట. ఫాస్ట్ ఫుడ్, ఆయిల్ లో వేయించిన ఆహార పదార్థాలు, చక్కెర ఎక్కువగా ఉండే డ్రింక్స్, శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుందని..ఇది నెమ్మదిగా కాలేయాన్ని దెబ్బతీస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఈ లక్షణాలు కనబడితే డేంజరే తరుచుగా బరువు పెరుగుతుండటం, విపరీతమైన అలసట, కడుపులో బరువుగా అనిపించడం లేదా నొప్పిగా ఉండటం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు మీ లివర్ లో ఏదో సమస్య ఉందని సూచిస్తాయి. కరెక్ట్ టైంలో గుర్తించి జాగ్రత్తలు తీసుకోకుంటే ఈ చిన్న సమస్యలు తర్వాత కాలేయ సిర్రోసిస్ లేదా ప్రాణాంతకమైన కాలేయ క్యాన్సర్ కు దారితీయవచ్చు అని డాక్టర్లు తెలిపారు. ఇలా చేయడం మంచిది ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ముఖ్యం.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మద్యపానానికి దూరంగా ఉండటం లేదా తగ్గించడం చేయాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని డాక్టర్లు సూచిస్తున్నారు. బరువును అదుపులో ఉంచుకోవాలని..క్రమం తప్పకుండా కాలేయ పనితీరు టెస్టులు చేయించుకోవడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులను అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..డాక్టర్ల సలహా లేదా సూచనలు లేకుండా ఎలాంటి మెడిసిన్స్ వాడకూడదు. ఇలా చేయడం వల్ల కాలేయం చాలా పెద్ద డేంజర్ లో పడే అవకాశముంటదట.

## ఆహా ఏమి రుచి..బెస్ట్ చికెన్ స్టార్టర్..






చికెన్ తో అనేక రకాల వెరైటీలు తయరుచేసుకోవచ్చు. అలాంటి వాటిల్లో డ్రాగన్ చికెన్ ఒకటి. డ్రాగన్ చికెన్ ఒక ప్రసిద్ధ ఇండో చైనీస్ వంటకం. ఇది రుచికరమైనది మాత్రమే కాదు కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. ఈవెనింగ్ టైంలో స్నాక్ గా తినడానికి పర్ఫెక్ట్ గా ఉంటుంది. చాలా రెస్టారెంట్లలో డ్రాగన్ చికెన్ తినాలంటే కొద్దిగా ఎక్కువగానే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే దీనిని ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోవచ్చు. డ్రాగన్ చికెన్ ను తయారు చేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

డ్రాగన్ చికెన్ తయారీకి కావలసిన పదార్థాలు బోన్‌లెస్ చికెన్ - 500 గ్రాములు నూనె - సరిపడా గుడ్డు - 1 పచ్చిమిర్చి - 2 ఉల్లిపాయ - 1 క్యాప్సికమ్- 1 మొక్క జొన్న పిండి - 3 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి తరుగు - 1 టేబుల్ స్పూన్ సోయా సాస్ - 2 టేబుల్ స్పూన్లు.

టొమాటో కెచప్ - 3 టేబుల్ స్పూన్లు రెడ్ చిల్లీ సాస్ - 1 టేబుల్ స్పూన్ అల్లం తరుగు - 1 టీస్పూన్ మిరియాల పొడి - 1/2 టీస్పూన్ మైదా - 2 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి సరిపడా వెనిగర్ - 1 టీస్పూన్ చక్కెర - 1/2 టీస్పూన్ నీరు లేదా చికెన్ స్టాక్ - 2 టేబుల్ స్పూన్లు వేయించిన జీడిపప్పు - 2 టేబుల్ స్పూన్లు కొత్తిమీర తరుగు - కొద్దిగా .

-సాస్ కోసం..పాన్‌లో నూనె వేడి చేసి వెల్లుల్లి, అల్లం,పచ్చిమిర్చి వేసి ఒక నిమిషం వేయించండి. తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి అవి కొద్దిగా మెత్తబడే వరకు వేయించాక క్యాప్సికమ్ ముక్కలు వేసి ఒక నిమిషం పాటు వేయించండి. అవి మరీ మెత్తగా కాకుండా కొద్దిగా క్రంచీగా ఉండాలి. సోయా సాస్, టొమాటో కెచప్, రెడ్ చిల్లీ సాస్, వెనిగర్,చక్కెర వేసి బాగా కలపండి. -నీరు లేదా చికెన్ స్టాక్ వేసి సాస్ ని కొద్దిగా చిక్కబడనివ్వండి. వేయించిన చికెన్ ముక్కలు వేసి సాస్ తో బాగా కలపండి. దీంతో సాస్ చికెన్ కు బాగా పడుతుంది. -చివరగా వేయించిన జీడిపప్పు వేసి కలపండి. -కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేసుకోండి. అంతే డ్రాగన్ చికెన్ రెడీ. దీనిని వేడి వేడిగా తింటే లేదా ఈవెనింగ్ టైం స్నాక్ గా సూపర్ ఉంటుంది.

## కొర్రమీను చేపల పచ్చడి..



చేపలు అంటే చాలా మందికి ప్రాణం. చేపలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలగడంతో పాటు.. ఆ చేపల కూర చాలా రుచికరంగా ఉంటుంది. చేపలతో ఎన్నో రకాల వంటకాలు చేసుకోవచ్చు. అవన్నీ చాలా రుచికరంగా ఉన్నాయి. వాటిలో కొర్రమీను చేపల కూరలు చాలా రుచికరంగా ఉంటాయి. ఈ కొర్రమీను చేపలతో పచ్చడి పెట్టుకుంటే అవి చాలా రోజులు రావడంతో పాటు.. చాలా రుచికరంగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. కానీ దానిని ఎలా చేసుకోవాలో ఎవరికీ తెలియదు. అందుకే ఈ స్టోరీలో కొర్రమీను చేపల పచ్చడి ఎలా పెట్టుకోవాలో వివరించాము. చదివి మీరు కూడా ట్రై చేసి చూడండి.

కొర్రమీను చేపల పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు కొర్రమీను చేప ముక్కలు - 1 కేజీ పల్లీ నూనె - సుమారు ½ లీటర్ పసుపు - ½ టీస్పూన్ ఉప్పు - రుచికి సరిపడా కారం పొడి - 1 కప్పు (తక్కువ మసాలా ఇష్టమైతే తగ్గించవచ్చు) తాజా అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 5 టేబుల్ స్పూన్లు నిమ్మరసం - ½ కప్పు కరివేపాకు - కొన్ని రెమ్మలు.

మసాలా పొడి తయారీకి: ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు మెంతులు - ½ టీస్పూన్ ఆవాలు - ½ టీస్పూన్ జీలకర్ర - ½ టీస్పూన్ లవంగాలు, యాలకులు - తలపాగలన్ని (దాదాపు 6-8) దాల్చిన చెక్క - చిన్న ముక్క.

కొర్రమీను చేపల పచ్చడి తయారీ విధానం: 1. చేప ముక్కల ప్రిపరేషన్.

ముందుగా కొర్రమీను చేప ముక్కలను శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా కడుక్కునేటప్పుడు ముక్కలపై కాస్త నిమ్మరసం, ఉప్పు వేసి నీటిలో వేసి కడగాలి. ఇలా చేయడం వల్ల ముక్కలు బాగా నీటిగా క్లీన్ అవుతాయి. కడిగిన తరువాత అందులోని నీరు పూర్తిగా కారిన తర్వాత వాటిని శుభ్రమైన బట్టపై పరచి, పైన ఫ్యాన్ వేసి తడిగా ఉండకుండా ఎండబెట్టాలి.

2. మసాలా పొడి తయారీ ఇప్పుడు ఒక కడాయి తీసుకొని అందులో ధనియాలు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వేసి కొద్దిగా వేయించాలి. తర్వాత మెంతులు, ఆవాలు, జీలకర్ర వేసి అన్ని మసాలాలు తళతళలాడేవరకు వేయించి, చల్లారిన తర్వాత మిక్సీలో పొడి చేసుకోవాలి. దీంతో పచ్చడిలో వేసుకునే మన మసాలా రెడీ అయిపోయినట్లే. 3. చేప ముక్కలు ఫ్రై చేయడం ఇప్పుడు ఒక కడాయిలో నూనె వేడి చేసి, పసుపు %డ% ఉప్పు కలిపిన చేప ముక్కలను వేసి మీడియం ఫ్లేమ్‌లో డీప్ ఫ్రై చేయాలి. ముక్కలు గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించి పక్కన పెట్టాలి. 4. పచ్చడి పేస్ తయారీ ఇప్పుడు అదే నూనెలో అల్లం-వెల్లుల్లి పేస్ట్ వేసి, పచ్చి వాసన పోయేవరకు వాటిని బాగా వేయించాలి. ఆ తర్వాత కరివేపాకు వేసి కొంచెం సేపు మగ్గనివ్వాలి. అనంతరం అందులో ఫ్రై చేసిన చేప ముక్కలు, కారం పొడి, ఉప్పు, మరియు తయారైన మసాలా పొడి వేసి బాగా కలపాలి. 5. ఫైనల్ టచ్ చివరగా స్టవ్ ఆఫ్ చేసి పచ్చడి చల్లారిన తర్వాత నిమ్మరసం కలిపి, మళ్ళీ మెత్తగా కలిపితే... పచ్చడి రెడీ! ఈ చేపల పచ్చడిని గాజు జార్‌లో లేదా ఎయిర్‌టైట్ కంటైనర్‌లో నిల్వ ఉంచితే 2 నెలల వరకూ తాజాగా ఉంటుంది.



## మీ ఆకలిని తీర్చే, రుచిని పెంచే దబ్బకాయ పులిహోర..ఎలా చేసుకోవాలంటే

నిమ్మపండుతో చేసే పులిహోర, చింతపండుతో చేసిన పులిహోర తిని తిని బోర్ కొట్టేసిందా? కొత్త రకంగా పులిహోరను చేసి తినాలనుందా? అయితే వెంటనే దబ్బకాయ పులిహోర ట్రై చేయండి. ఇది మీ నోటికి కొత్త రుచిని అందిస్తుంది. పిల్లలు కూడా దీనిని చాలా ఇష్టంగా తింటారు. లంచ్ బాక్సులలో పెట్టుకోడానికి కూడా పర్ఫెక్ట్ గా ఉంటుంది. ఆరోగ్యం,రుచి కలగలిసిన నోరూరించే దబ్బకాయ పులిహోరను ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి. దబ్బకాయ పులిహోర తయారీకి కావలసిన పదార్థాలు -వేడి అన్నం -కరివేపాకు -ఆయిల్ -దబ్బకాయ -అల్లం -జీడిపప్పు -పచ్చిమిర్చి -ఎండుమిర్చి -ఆవాలు -మినపప్పు -పల్లీలు -పసుపు -శెనగపప్పు -పసుపు -క్యారెట్ తరుము -కొత్తిమీర దబ్బకాయ పులిహోర తయారీ విధానం -ముందుగా వేడి అన్నంని ఓ డీసులో వేసి అందులో కొద్దిగా కరివేపాకు వేసి కలిపి అన్నాన్ని చల్లారనివ్వాలి. -తర్వాత ఒక దబ్బకాయ తీసుకొని దానిని రెండు ముక్కలుగా కట్ చేసి వాటి రసాన్ని ఓ గిన్నెలో పిండుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 5 టీస్పూన్ల ఆయిల్ వేడి చేసి వేడి చెయ్యాలి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో 3 టీస్పూన్ల పల్లీలు వేసి వేపుకోవాలి. పల్లీలు లైట్ గా కలర్ మారిన తర్వాత అందులో అర టీస్పూన్ ఆవాలు, అరటీస్పూన్ మినపప్పు, అరటీస్పూన్ శెనగపప్పు వేసి కలుపుకోవాలి. -తర్వాత అందులో చిన్నగా కట్ చేసిన అల్లం ముక్కలు కొద్దిగా, 10 జీడిపప్పు పలుకులని, 7 ఎండుమిరపకాయలు, 4 చీల్చిన పచ్చిమిర్చి వేసి అన్నింటిని వేయించుకోవాలి. చివరలో రెండు రెమ్మల కరివేపాకు, పావు టీస్పూన్ పసుపు వేసి అన్నింటిని బాగా వేయించుకోవాలి. -అన్నీ బాగా వేగిన తర్వాత ఈ తాళింపుని చల్లారిన అన్నంలో వేసుకోవాలి. అన్నంలోనే రుచికి తగినంత ఉప్పు, కొద్దిగా క్యారెట్ తురుము, కొద్దిగా కొత్తిమీర వేసి అన్నీ కలిసేటట్లు అన్నాన్ని బాగా కలుపుకోవాలి. -ఇప్పుడు పక్కన పెట్టుకున్న దబ్బకాయ రసాన్ని సరిపోయినంత అన్నంలో వేసి బాగా కలుపుకోవాలి. అంతే దబ్బకాయ పులిహోర రెడీ. -దబ్బకాయ రసం మిగిలిపోయి ఉంటే దానిని ఫ్రిడ్జ్ లో పెట్టుకోండి. ఎప్పుడు కావాలంటే అప్పుడు మళ్లీ దబ్బకాయ పులిహోర చేసుకోవచ్చు.

# సినిమా న్యూస్

## బెడిసి కొట్టిన జాన్వీ స్ట్రాటజీ.. జాగ్రత్త పడకపోతే?



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఓ పక్క సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో నటిస్తూనే.. మరోవైపు బాలీవుడ్ లో టైర్ 2 హీరోలతో నటిస్తోంది. సౌత్ ఇండస్ట్రీలో ఈ హీరోయిన్ నటించిన సినిమా హిట్ అయినా క్రెడిట్ మాత్రం దక్కలేదు. ఇప్పుడు బాలీవుడ్ లో వరుస సినిమాలు చేసినప్పటికీ ఒక్క సినిమా కూడా పేరు తెచ్చిపెట్టడం లేదు. దానికి కారణం అవుట్ డేటెడ్ కథలను ఎంచుకోవడమే. అన్నీ పాత చింతకాయ పచ్చడి కథలను ఎంచుకోవడం వల్లే జాన్వీకపూర్ కి బాలీవుడ్ లో వరుస ఫ్లాప్ లు ఎదురవుతున్నాయి అని సినీ విశ్లేషకులు కూడా చెబుతున్నారు.. అలా అని యాక్టింగ్ బాలేదని కాదు. తనకు ఇచ్చిన పాత్రకి 100% న్యాయం చేస్తుంది. కానీ ఎందుకో ఈమె ఎంచుకునే కథలు ప్రేక్షకులను ఆకట్టుకోవడం లేదు. ఫలితంగా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ గా నిలుస్తున్నాయి. అయితే రీసెంట్ గానే ఈ హీరోయిన్ పరమ్ సుందరి అనే మూవీతో మన ముందుకు వచ్చింది.కానీ ఈ సినిమా ఎలాంటి రిజల్ట్ ఇచ్చిందో చెప్పనక్కర్లేదు.దీనికి తోడు ఇటీవల హెూమ్ బౌండ్ అనే సినిమా కూడా విడుదలయ్యింది. ఈ సినిమా ఏకంగా ఆస్కార్ ప్రదర్శనకి కూడా ఎంపికైంది. కానీ ఈ సినిమా థియేటర్లలోకి వచ్చిన విషయం కూడా తెలియదు. అలా మొదటి రోజు కేవలం 30 లక్షల కలెక్షన్స్ మాత్రమే వసూలు చేసింది. దసరా సందర్భంగా విడుదలైన సన్నీ సంస్కారికీ తులసీ కుమారి సినిమా కూడా పాత చింతకాయ పచ్చడి లాగే ఉంది. ఈ సినిమా అక్టోబర్ 2న కాంతార: చాప్టర్ 1 మూవీకి పోటీగా విడుదలైనప్పటికీ.. ఆ సినిమా కలెక్షన్ల ముందు ఈ సినిమా నిలవలేకపోయింది. ముఖ్యంగా ఈ సినిమా కోసం జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ లు ఇద్దరు గట్టి ప్రమోషన్స్ చేసినప్పటికీ సినిమాకి ఫలితం లేకుండా పోయింది. ముఖ్యంగా ఈ సినిమా స్టోరీ చూసుకుంటే ప్రేమించిన వాళ్లపై రివేంజ్ తీర్చుకునే నేపథ్యంలో తెరకెక్కిన స్టోరీ.. ఇందులో సన్నీ పాత్రలో వరుణ్ ధావన్, తులసి కుమారి పాత్రలో జాన్వీ కపూర్ నటించారు. ఇందులో సన్నీ పాత్రలో చేసిన వరుణ్ ధావన్ మొదట హీరోయిన్ సన్యా మల్హోత్రాని ప్రేమిస్తాడు. కానీ సన్యా మల్హోత్రా మాత్రం వాడుకొని వదిలేసి కోటీశ్వరుడిని వివాహం చేసుకోవాలని ఫిక్స్ అవుతుంది. దాంతో వరుణ్ ధావన్ ఎలాగైనా ప్రేమించిన అమ్మాయిపై రివేంజ్ తీర్చుకోవడం కోసం తన గర్ల్ ఫ్రెండ్ ని పెళ్లి చేసుకోబోతున్న వ్యక్తి మాజీ గర్ల్ ఫ్రెండ్ అయినా తులసి కుమారి అంటే జాన్వీ కపూర్ తో చేతులు కలిపి రివేంజ్ తీర్చుకోవడానికి ఇద్దరు ప్లాన్ వేస్తారు.




## ముంబై ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్ గా కీర్తిసురేష్.. హైలెట్ అదే!




సౌత్ బ్యూటీ కీర్తి సురేష్ తాజాగా తన ట్రెండీ లుక్స్ తో మెయిన్ మీడియాలో హైలెట్ గా నిలిచింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పాల్గొన ఒక ఈవెంట్లో అందరికంటే ఈమె సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచింది. మరి ఇంతకీ కీర్తి సురేష్ ఏ ఈవెంట్ కి వెళ్ళింది అంటే.. తాజాగా నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్లో నిర్వహించిన %దీజశ్రీస్త్రుఖతీఱ% ఈవెంట్లో కీర్తి సురేష్ బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్ తో అద్భుతమైన జువెలరీ మోడల్స్ ధరించి మెరిసింది. ఈ ఈవెంట్లో కీర్తి సురేష్ తో పాటు ప్రియాంక చోప్రా, సమంతా రుత్ ప్రభు, త్రిప్తి డిమ్రీ, తమన్నా భాటియా వంటి నటీమణులు సందడి చేశారు. అయితే ఈ ఈవెంట్లో అందరికంటే స్పెషల్ అట్రాక్షన్ గా హీరోయిన్ కీర్తి సురేష్ నిలిచింది. దానికి కారణం ఆమె తన మెడలో వేసుకున్న పాము లాంటి నెక్ చైన్.. రోమన్ హస్తకళను భారతీయ కళాత్మకతతో అందంగా కలగలిపి చేసే లగ్జరీ బ్రాండ్ సెర్పెంటి కలెక్షన్ ని ధరించి కీర్తి సురేష్ ఆ ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ప్రస్తుతం ఈ ఈవెంట్ కి సంబంధించిన ఫోటోలు,వీడియోలు నెట్టింట వైరల్ గా మారడంతో పాటు కీర్తి సురేష్ తన సోషల్ మీడియా ఖాతాలో కూడా ఆ బ్లాక్ డ్రెస్ లో ఉన్న ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలో అన్నింటికంటే కీర్తి సురేష్ ధరించిన సెర్పెంటి నెక్ చైన్ హైలెట్గా నిలుస్తోంది. అంతేకాదు ఈ ఫోటోలకు క్యాప్షన్ గా ..” ఇది నిన్నటి రాత్రి అంతా స్నేక్ ఇయర్ అంటూ క్యాప్షన్ ఇచ్చి %దీజశ్రీస్త్రుఖతీఱ% స్ఫూర్తి, వారసత్వం భారతీయ వారసత్వంతో కలిసి పోవడాన్ని చూడడం నిజంగా అద్భుతంగా ఉంది” అంటూ రెడ్ హాట్ సింబల్ ని షేర్ చేసింది. ప్రస్తుతం కీర్తి సురేష్ పెట్టిన ఈ పోస్ట్ కి కొద్ది గంటల్లోనే వేలాది లైక్స్ వచ్చాయి. అయితే కీర్తి సురేష్ షేర్ చేసిన ఈ ఫోటోలపై విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. దానికి కారణం కీర్తి సురేష్ పెళ్లి తర్వాత తన లుక్ మొత్తం మారిపోయింది అనే రూమర్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆమె స్టైలిష్ డ్రెస్సులు వేసుకున్నప్పటికీ మొహంలో కొన్ని మార్పులు కొట్టచ్చినట్టు కనిపిస్తున్నాయని వాటిని ఎత్తిచూపుతున్నారు నెటిజన్స్. ఆమె ముఖం లో ముసలి ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయని కొంతమంది నెగటివ్ కామెంట్లు కూడా పెడుతున్నారు. కానీ కీర్తి సురేష్ అభిమానులు మాత్రం ఈ నెగటివ్ కామెంట్లను ఖండిస్తున్నారు.

## రుక్మిణి నేషనల్ క్రష్ రీప్లేస్..!



రిషబ్ శెట్టి కాంతారా ప్రీక్వెల్ గా కాంతారా చాప్టర్ 1 గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రిషబ్ శెట్టి డైరెక్ట్ చేస్తూ నటించిన ఈ సినిమా మళ్లీ అతని మ్యాజిక్ తో మెస్మరైజ్ చేశాడు. సినిమా చూసిన ఆడియన్స్ సూపర్ అనేస్తున్నారు. కాంతారా సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి సక్సెస్ అయ్యింది. ఆ సినిమాలో క్లైమాక్స్ యాక్టింగ్ తో రిషబ్ శెట్టి నేషనల్ అవార్డ్ అందుకున్నాడు. కాంతారా ప్రీక్వెల్ అదే కాంతారా చాప్టర్ 1 లో కూడా రిషబ్ శెట్టి నెక్ట్స్ లెవెల్ యాక్టింగ్ తో అదరగొట్టాడు. సినిమాపై ఉన్న అంచనాలకు తగినట్టుగానే ఈ సినిమా విజువల్ ఎక్స్ పీరియన్స్ అందించింది. ఐతే ఈ సినిమాలో మరో హైలెట్ ఏంటంటే కనకావతి రోల్ చేసిన రుక్మిణి వసంత్. సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ కి దగ్గరైన రుక్మిణి వరుస సినిమాలతో అదరగొట్టేస్తుంది. ఈమధ్యనే శివ కార్తికేయన్ మదరాసి సినిమాలో నటించింది రుక్మిణి. ఇక కాంతారా చాప్టర్ 1లో తన రోల్ తో సర్ ప్రైజ్ చేసింది రుక్మిణి. ఆల్రెడీ యూత్ ఆడియన్స్ ఆమె వల్లో పడగా.. తన పెర్ఫార్మెన్స్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది అమ్మడు. కాంతారా చాప్టర్ 1 చూసిన ప్రతి ఒక్కరు కూడా రుక్మిణి గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటున్నారు. ఇక కొందరైతే నేషనల్ క్రష్ ట్యాగ్ ని రుక్మిణికి ఇచ్చేయాల్సిందే అని అంటున్నారు. నేషనల్ క్రష్ గా రష్మిక మందన్న కొనసాగుతుంది. గ్లామర్, యాక్టింగ్ రెండిటిలో రష్మిక దూసుకెళ్తుంది. ఐతే ఇప్పుడు ఆ నేషనల్ క్రష్ ట్యాగ్ ని రుక్మిణితో రీప్లేస్ చేస్తుందని అంటున్నారు. రుక్మిణి నిజంగానే ఆ రేంజ్ కెపాసిటీ ఉందని ప్రూవ్ చేసుకుంటుంది. కాంతారా చాప్టర్ 1లో ఆమె లుక్స్, యాక్టింగ్ అన్నీ కూడా అదుర్స్ అనిపిస్తున్నాయి. ఇక నెక్ట్స్ అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుంది. సో ఆ సినిమాతో మళ్లీ అమ్మడు పాన్ ఇండియా లెవెల్ లో డిస్కషన్స్ లో ఉంటుంది. రుక్మిణి వసంత్ చూస్తుంటే సౌత్ లో టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని అనిపిస్తుంది.

## మాస్టర్ ప్లాన్ తో.. మాస్ రాజా అనార్కలి..!



మాస్ మహారాజ్ రవితేజ నెక్ట్స్ మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార నాగవంశీ నిర్మిస్తున్నారు. మాస్ జాతర సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది. ధమాకా హిట్ పెయిర్ మరోసారి మాస్ ఆడియన్స్ కి జాతర శోభ తెచ్చేలా ఈ సినిమా వస్తుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో కాస్త కన్ ఫ్యూజన్ ఏర్పడగా ఫైనల్ గా అక్టోబర్ 31న ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. ఈసారి మాస్ రాజా ఫ్యాన్స్ కి కచ్చితంగా మాస్ ఫీస్ట్ అంటున్నారు మేకర్స్. ఇక ఈ సినిమా తర్వాత రవితేజ కిషోర్ తిరుమల డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. అనార్కలి టైటిల్ తో వస్తున్న ఈ సినిమాలో కెతిక శర్మ, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కిషోర్ తిరుమల సినిమాలన్నీ చాలా సైలెంట్ గా ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ గా ఉంటాయి. అతను మాస్ మహారాజ్ రవితేజతో సినిమా చేయడం సంథింగ్ స్పెషల్ గా ఉంది. ఐతే ఈ సినిమా యూరప్ షెడ్యూల్ ఒక్కటి పెండింగ్ ఉందట. త్వరలోనే యూరప్ వెళ్లి అక్కడ లాంగ్ షెడ్యూల్ లో సినిమా పూర్తి చేస్తారట. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. అనార్కలి సినిమా రవితేజ సినిమాల్లో ప్రత్యేకమైన సినిమాగా మరోసారి రవితేజ వింటేజ్ డేస్ ని గుర్తు చేసేలా ఉంటుందని అంటున్నారు. మాస్ జాతర రిలీజ్ అవ్వడమే ఆలస్యం.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com